నేటి దినపత్రిక
# సూర్య
కర్నూలు | నంద్యాల
బుధవారం | 24 జనవరి 2024 పేజీలు 8


తెప్ప సాయంతో నది దాటుతూ పాఠశాలలు, కళాశాలకు వస్తున్న విద్యార్థిని, విద్యార్థులు

నది దాటి...
## సరస్వతి ఒడికి..!

- ప్రతిరోజు సాహసం చేస్తున్న విద్యార్థులు
- తెప్పతో నది దాటుతూ సాహసం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ఆ గ్రామాల విద్యార్థులు ప్రతిరోజూ సాహసం చేయాల్సిందే. నది దాటి.. సరస్వతి ఒడికి చేరుతున్నారు. తెప్ప సాయంతో నది దాటాల్సిన పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళితే.. ఈ.తాండ్రపాడు, పూలతోట, గొందిపర్ల గ్రామాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు కర్నూలు నగరంలోని వివిధ పాఠశాలలు, కళాశాల్లో చదువుకుంటున్నారు. ఆయా గ్రామాల నుంచి బస్సు సౌకర్యం ఉన్నా పాఠశాల, కళాశాల సమయాలకు ఆలస్యం అవుతోంది. దీంతో ఆయా గ్రామాల విద్యార్థిని, విద్యార్థులు ప్రతిరోజూ తెప్ప సాయంతో నది దాటుతూ పాఠశాలలు, కళాశాలలకు మిగతా 2లో

మహిళలకు ఆర్థిక చేయూత ఇచ్చేందుకే
# వైఎస్సార్ ఆసరా

- జిల్లాలో 2.49లక్షల మందికి పొదుపు లబ్ధి
- రూ.142.36కోట్లు జమ
- జిల్లా కలెక్టర్ జి.సృజన


మెగా చెక్కును అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** మహిళలకు ఆర్థిక చేయూత ఇచ్చేందుకే వైఎస్సార్ ఆసరా పథకం అని జిల్లా కలెక్టర్ జి.సృజన అన్నారు. వైఎస్సార్ నాల్గవ విడత ద్వారా జిల్లాలోని 25,705పొదుపు సంఘాల్లోని 2,49,976మంది పొదుపు మహిళకలు రూ. 142. 36కోట్లు జమ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వైఎస్సార్ ఆసారా నాల్గవ విడత కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన సందర్భంగా ఆ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా కలెక్టర్ జి.సృజన, ఎమ్మెల్సీ మధుసూదన్, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్‌చంద్రబోస్, డీసీఎంఎస్ చైర్మన్ శిరోమణి మద్దయ్య, 25వవార్డు కార్పొరేటర్ సత్యనారాయణ, లబ్ధిదారులు వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా ద్వారా అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా ఒకరి మీద ఆధారపడకుండా సొంతగా వ్యాపారం చేసుకుంటూ తమకు తాము స్వయం ఉపాధి ద్వారా వారి కుటుంబాలను పోషించుకునే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సలీంబాష, మెప్మా పీడీ నాగశివలీల, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.


వైయస్సార్ ఆసరా చెక్కును అందజేస్తున్న కలెక్టర్, పాపిరెడ్డిలు

## వైఎస్సార్ ఆసరాతో మహిళల అభివృద్ధి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని వైయస్సార్ ఆసరా 4వ విడత పథకం కింద డీఆర్‌డీఏ, మెప్మా పరిధిలోని 26,012 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,53,077 మహిళా లబ్ధిదారులకు రూ. 167.41కోట్లు జమ చేశామని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ ఆసరా నాలుగో విడత నగదు జమ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169మంది అక్కాచెల్లెమ్మల ఖాతాల్లో రూ. 6,394. 83కోట్ల ఆర్థిక సాయాన్ని మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తున్న ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారుడు హబీబుల్లా, సునీత, శశికళరెడ్డి, తదితరులు మిగతా 2లో

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన
8లో..

## నగరాభివృద్ధికి సహకరించాలి

- నగర మేయర్ బి.వై రామయ్య


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ బి.వై.రామయ్య

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరాభివృద్ధికి అందరూ సహకరించాలని నగర మేయర్ బి.వై.రామయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఛాంబర్‌లో స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు . ఈ సమావేశంలో 18అంశాలతో కూడిన అజెండాను ప్రవేశపెట్టి అన్నింటికి ఆమోదం తెలుపుతున్నట్లు తీర్మానం చేశారు. నగర కమిషనర్ భార్గవతేజ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మిగతా 2లో

28న నారా చంద్రబాబు
# పత్తికొండకు రాక



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఈ నెల 28వతేదీన కర్నూలు జిల్లా పత్తికొండకు వస్తున్నట్లు కర్నూలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బీటీనాయుడు తెలిపారు. శుక్రవారం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. 2019 తర్వాత రాష్ట్రంలో అరాచక, అవినీతి, అక్రయ, హత్యా రాజకీయాలు, కూల్చివేతలు, దాడులతో జగన్‌రెడ్డి పాలన సాగిందన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ప్రజలను అప్రమత్తం చేసేందుకే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రా.. కదలిరా నినాదంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారన్నారు. కావునా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున రావాలని ఆయన కోరారు.

## ఆర్టీవో సిబ్బంది అరెస్టు - రిమాండ్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** అంతర్‌రాష్ట్ర ఆర్టీవో చెక్‌పోస్టులో ఏసీబీ అధికారులు దాడుల్లో పట్టుబడిన ఎంవీఐ, సిబ్బందిని మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చెక్‌పోస్టులో రూ. 2లక్షలతో పట్టుబడిన ఎంవీఐ సునిల్‌కుమార్‌తోపాటు మరో ఏడుగురు యూసుఫ్, మనోజ్‌కుమార్, రామచంద్రగౌడ్, అనిల్, మధు, వెంకటరవికాంత్, భాస్కర్‌లను ఏసీబీ డీఎస్పీ వెంకటాద్రి ఏసీబీ కోర్టులో హాజరుపరుచగా జడ్జి వారికి 14రోజుల రిమాండ్ విధించినట్లు డీఎస్పీ తెలిపారు.

కర్నూలు ముస్లింలందరూ
## టీడీపీకి మద్దతునిస్తున్నారు
8లో

25న అర్లబండ అంబాభవాని
## రథోత్సవం
8లో



తెప్ప సాయంతో నది దాటుతూ పాఠశాలలు, కళాశాలకు వస్తున్న విద్యార్థిని, విద్యార్థులు

## నది దాటి.. సరస్వతి ఒడికి..!

(మొదటిపేజీ తరువాయి)

చేరుకుంటున్నారు. తెప్ప ద్వారా నది దాటే సమయంలో ఏదైనా ప్రమాదం జరిగితే అంతే సంగతులుగా మారింది. దీంతో ప్రతిరోజూ దినదిన గండంగా విద్యార్థిని, విద్యార్థులు నది దాటుతూ పాఠశాలలు, కళాశాలకు చేరుకుంటున్నారు. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వైఎస్సార్ ఆసరాతో మహిళల అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

వీక్షించారు. ఈసందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా 4వ విడత పథకం కింద జిల్లాలోని డీఆర్‌డీఏ, మెప్మా పరిధిలోని 26,012 స్వయం సహాయక సంఘాలకు రూ.167.41కోట్లు జమ చేశామన్నారు. హబీబుల్లా మాట్లాడుతూ రాష్ట్ర మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రధాన లక్ష్యంతో మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేసేలా ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు. అనంతరం స్వయం సహాక సంఘాల మహిళలకు చెక్కును అందజేశారు.

## అంతరాష్ట్ర చెక్‌పోస్ట్‌లో చెకింగ్ నిల్

### వాహనాలను చెక్ చేసే నాధుడే కరువయ్యారు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** అంతరాష్ట్ర చెక్‌పోస్ట్‌లో పనిచేస్తున్న ఎంబీఏ సిబ్బందిని ఏసీబీ అధికారులు పట్టుకొని జైలుకు పంపడంతో బెంబే లెత్తిన ఆర్టీఓ అధికారులు మంగళ వారం చెకింగ్ చేయకుండా వదిలే శారు. అంతరాష్ట్ర ఆర్టీవో చెక్‌పోస్ట్‌లో వందల వాహనాలు వెళుతూ ఉంటా యి. కేవలం ఏసీబీకి పట్టు పడ్డారన్న ఉద్దేశంతో వాహనాలను గాలికి వదిలేయడంతో ఆ ప్రాంతమంతా నిర్మానుషంగా మారింది. ఎన్నో వాహనాలు అక్రమ రవాణా జరుగుతున్న హెవీ లోడ్‌తో వెళుతున్న పట్టుకునే నాధుడే కరువయ్యాడు. దీనిపైన ఆర్టీవో ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం.



## ఓటర్ల అవగాహన కోసం ఈవిఎంల ప్రదర్శన

### – నేటి నుంచి ఫిబ్రవరి 4 వరకు ఓటర్లకు అవగాహన



మాట్లాడుతున్న రవికుమార్



ఓటింగ్ యంత్రం

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఈవిఎం ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానం పై అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేస్తున్నట్లు బండిఆత్మకూరు తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా నేటి నుంచి ఈవిఎం, వివి పాట్‌లపై ఓటర్లకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లకు, కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారికి సంబంధించిన పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శనలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. నేడు భోజనం, సంతజూటూరు, పెద్దదేవలాపురం, పరమటూరు గ్రామాల్లో, శుక్రవారం నారాయణాపురం గ్రామంలో, అలాగే ఫిబ్రవరి 4వ తేదీ వరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ఓటర్లు ఈవిఎంల ద్వారా ఓటింగ్ వేసే విధానం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### – వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండలం మాధవరం గ్రామంలో మాధవరం రామిరెడ్డి తనయులు, టీడీపీ నాయకులు రాఘవేంద్రరెడ్డి, రఘునాథ్ రెడ్డి,రామకృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మంత్రాలయంలో ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ, భవిష్యత్తులో విజన్ కలిగి ఉన్న నాయకుడు నారాలోకేష్ అని, పాదయాత్ర చేసి యువత ఏదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగ ఉపాధి సమస్యలను తెలుసుకుంటూ, పేదల, రైతుల సమస్యలను పాదయాత్రలో తెలుసుకొని టీడీపీ అధికారంలోకి రాగానే సమస్యలను పరిష్కరించడానికి కృషి చేసే నాయకుడని కొనియాడారు. ఆయన బాటలోనే మేము కూడ నడుస్తామన్నారు. లోకేష్ ఆరోగ్యంగా ఉండి ఉన్నతమైన పదవులు అలంకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత రాకేష్ రెడ్డి, మాధవరం ఎంపిటీసీ ఈరన్న, భీమ్‌రెడ్డి, ప్రతాప్, వరదరాజులు, మధు, మాలపల్లె లక్ష్మన్న, రచ్చుమర్రి శివ, వీరేష్, శ్రీనివాసులు, తిమ్మాపురం తిమ్మప్ప, రాఘవేంద్ర, ప్రభుదాస్, వగరూరు వీరారెడ్డి, చిలకలడోన రామకృష్ణ, కల్లుకుంట రాముడు, పరామన్‌దొడ్డి కేశవ, టీడీపీ కార్యకర్తలు, నందమూరి అభిమానులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## నగరాభివృద్ధికి సహకరించాలి

(మొదటిపేజీ తరువాయి)

తర్వాత నగరాభివృద్ధికి సరిపడ నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను ప్రజాప్రతినిధుల అభ్యర్థనల మేరకు ఆయా వార్డులకు నిధులను కేటాయించి అభివృద్ధి చేశామన్నారు. అజెండాలోని రెండు, మూడు అంశాలైన రాంప్రియనగర్‌లో ప్రజల అభ్యర్థన మేరకు మురుగుకాలువలు, సీసీరోడ్ల నిర్మాణం కోసం రూ.87లక్షలను మున్సిపల్ సాధారణ నిధుల నుంచి కేటాయించి పనులు చేయాలని తీర్మానించారు. అలాగే వెంకటరమణకాలనీలో ఉన్న 48 మున్సిపల్ షాపులకు గత నెల 14తేదీ నుంచి 16వతేదీ టెండర్ నిర్వహించగా కేవలం 9మంది మాత్రమే టెండర్‌లో పాల్గొనడం జరిగిందన్నారు. మిగిలిన షాపులకు టెండర్ నిర్వహించాలని తీర్మానించారు. కల్లూరు గ్రామ పంచాయతీ, మునుగాలపాడు, మామిదాలపాడు, స్టాంటన్‌పురం పంచాయతీలతోపాటు లక్ష్మీపురం, పందిపాడు, పెద్దపాడు గ్రామ పంచాయతీలు విలీనం కావడం వల్ల నగర పాలక పరిధి 117 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణం పెరిగిందన్నారు. దానికి అనుగుణంగా మెరుగైన పారిశుధ్యం అందించి ప్రజలకు ఎటువంట ఇబ్బందులు లేకుండా చేసేందుకు క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్) ఆధ్వర్యంలో రెడ్డి ఎంటర్‌ప్రైజెస్ 91క్లాప్ ఆటోల ద్వారా ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించి నగర సమీపంలోని డంప్‌యార్డుకు చేరవేయడం జరుగుతుందన్నారు. అయితే గత నెలరోజుల నుంచి క్లాప్‌డ్రైవర్లకు రెడ్డి ఏజెన్సీ జీతాలు చెల్లించకపోవడం వల్ల క్లాప్‌ఆటోలను నిలిపివేసి డ్రైవర్లు సమ్మె చేయడంతో నగరంలో ఎక్కడి చెత్త అక్కడ పేరుకపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పారిశుధ్య అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని నగర ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా నగరంలోని అన్ని డివిజన్‌లలో మెరుగైన పారిశుధ్య పనులు నిర్వహించేందుకు, ఇంటింటి నుంచి తడి, పొడి చెత్త, ఇతర వ్యర్థాలను వేరు చేసి, కాలువల్లో పూడిక తీసేందుకు మూడు నెలల కాలపరిమితిన 60మంది వర్కర్లను తీసుకునేందుకు సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నాగలక్ష్మిరెడ్డి, సంగాల సుదర్శన్‌రెడ్డి, నగరూరు శ్రీనివాసరావు, సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయం

### యువ నాయకుడు బొగ్గుల దస్తగిరి

**కోడుమూరు, మేజర్‌న్యూస్:** ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయధంకా మోగిస్తుందని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొగ్గుల దస్తగిరి అన్నారు మంగళవారం నారా లోకేష్ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని గార్గేయపురం, దిగువపాడు, శివరాంపురం గ్రామాలలో పర్యటించి కార్యకర్తలు నాయకుల మధ్య నారా లోకేష్ 41వ జన్మదిన ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా దస్తగిరి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాలాతయించాడని విమర్శించారు. తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ఎంతో ప్రగతి మార్గంలో నడిపించాడని అన్నారు. అధికార పార్టీ నాయకులు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులను వేధింపులకు గురి చేస్తున్నారని, అదేవిధంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల కార్పొరేషన్ల ద్వారా ఎలాంటి రుణాలు అందించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నవరత్నాలతో రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదని వైసీపీ నాయకులు కార్యకర్తలకు నవరత్నాల పథకాలు అన్యాయని ఆయన తెలిపారు రానున్న తెలుగుదేశం ప్రభుత్వం లో సూపర్ సిక్స్ పథకాల ద్వారా రాష్ట్ర నుండి ప్రజలందరికీ పథకాలు ఆయన చెప్పారు. రానున్న ఎన్నికల్లో విష్ణువర్ధన్ రెడ్డి నాయకత్వంలో కోడుమూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు మధుసూదన్ రెడ్డి లక్ష్మి రెడ్డి,బాస్కర్, హరి రెడ్డి మాజీ ఎంపిటీసీ అజయ్ యాదవ్, మాజీ ఎంపిటిసి అల్లిపీర, రఘుబాబు రెడ్డి, నరేంద్రారెడ్డి, ఆనంద్, సురేష్, రామోజి తదితరులు పాల్గొన్నారు.



## కొలనుభారతిలో వసంత పంచమికి ప్రత్యేక ఏర్పాట్లు చేయండి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొలనుభారతి క్షేత్రంలో వచ్చే నెల 14న సరస్వతిదేవి పుట్టిన రోజు వేడుకలైన వసంత పంచమి వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్ అధికారులకు సూచించారు. మంగళవారం కొలనుభారతి క్షేత్రంలో దేవస్థానం ఈఓ మోహన్, ఎంపీడీఓ మేరీ, అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి నెలకొన్న సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంత పంచమి వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. అందుకు తగ్గట్లు ఎలాంటి లోటుపాట్లు లేకుండా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. చారుగోచిని నదిని శుభ్రం చేయాలని అన్నారు. భక్తులకు ప్రత్యేక దుస్తు మార్పిడి గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు సేద తీరేందుకు చలువ పందిర్లు, అమ్మవారి దర్శనం కోసం క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్నారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. క్షేత్రంలో త్రాగునీటి సదుపాయం కల్పించాలని అన్నారు. విద్యుత్ అధికారులు క్షేత్రంను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు సదుపాయం కల్పించాలని అన్నారు. క్షేత్రంలో ఉన్న సమస్యలను అధికారులు సమన్వయం చేసుకుని సామరస్యంగా పరిష్కరించి భక్తులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్షరాభ్యాసం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. దేవస్థానం అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్

## హొళగుందలో భూకబ్జాదారుల ఆగడాలు మితి మీరిపోయాయి

★ నిద్రపోతున్న రెవెన్యూ అధికారులు.. టీడీపీ నాయకులు ఆగ్రహం

★ ఆధారాలతో నిరూపిస్తాం... ఉన్నతాధికారులు స్పందించాలి

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** హొళగుంద మండలంలోని భూకబ్జాదారుల ఆగడాలు మితి మీరిపోయాయని..ప్రభుత్వ భూములు,కొండలు కనబడితే చాలు పిండేస్తున్నారని..రెవిన్యూ అధికారులు మాత్రం నిద్రపోతున్నారని టీడీపీ సీనియర్ నాయకులు ఎస్.పొంపాపతి,కోనేరు దుర్గయ్య,దిడ్డి వెంకటేష్,టివిఎస్ షోరూం జాకీర్ తెలిపారు.మంగళవారం స్థానికంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.హొళగుందలోని సుళవాయి రస్తాలో..ఆదోని మార్గంలో ఇలా ఏక్కడ పటితే అక్కడ ప్రభుత్వ భూములు కనబడితే చాలు భూకబ్జా దారులు వాలిపోతారని చెప్పారు.మండల స్థాయి అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను కొండలను కబ్జాలు చేసి వాటిని జేసిపిలతో పోదును చేసి ప్లాట్లు వేసి అమ్ముకుని లక్షల్లో ఆదాయం పోతుతున్నారని ఆరోపించారు.కబ్జా చేసిన భూముల సర్వే నెంబర్లు,భూముల వివరాలతో పూర్తీ స్థాయిగా ఆధారాలు మా వద్ద ఉన్నాయని చెప్పారు. ఈ విషయాన్ని రెవిన్యూ అధికారులకు తెలిపినా ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.వెంటనే జిల్లా ఉన్నతాధికా రులు స్పందించి మండలంలోని మరిన్ని భూములు కబ్బా కాకుండా కాపాడాలని,కబ్జా కోరల్లో ఉన్న భూములను వెంటనే ఆధీనంలోకి తీసుకోవాలని లేని ఎడల రాబోయే రోజుల్లో తీవ్రంగా పరిణామాలు ఎదుర్కోనే పరిస్థితి ఉంటుందని అధికారులకు వారు హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో సూరన్న, మల్లయ్య, అబ్దుల్లా, ఆంజనేయులు, భాస్కర్ పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

# దీక్షను విరమింపజేసిన అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్

**సమ్మెలో ఉన్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు నిమ్మరసం ఇచ్చి విరమించిన వైకాపా మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డి**



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే. లలిత ఎస్.చాందిని ప్రాజెక్ట్ కార్యదర్శి ఆధ్వర్యంలో42వ రోజు జరుగుతున్న నిర్వాదిక సమ్మె యూనియన్ నాయకులు ప్రభుత్వం మధ్య జరిగిన చర్చలు సఫలం కావడం వలన మంగళవారం నిరసన విరమించడమైనది. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే. లలిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో అంగన్వాడి వర్కర్ల డిమాండ్స్ ను సానుకూలంగా తీరుస్తామని హామీ ఇవ్వడంతో యూనియన్ నాయకులు అందరూ కలిసి ఒకటే మాటకు వచ్చి సమ్మె విరమించాలని నిర్ణయించారు. అందులో భాగంగా వెల్దుర్తిలో సమ్మెలో ఉన్నవారికి వైయస్సార్ మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్ రెడ్డి, జెడ్పిసి సుంకన్న , పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గట్టు ఆరిఫ్ , పట్టణ కన్వీనర్ వెంకన్న నాయుడు, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు బి. మాధవస్వామి సమ్మెలో పాల్గొన్న వారికి నిమ్మరసం ఇచ్చి విరమించడం జరిగింది. నిరవధిక సమ్మె ఇంతవరకు కొనసాగించిన స్ఫూర్తి ఇక నుంచి ప్రతి ఒక్కరికివస్తుంది.ముందు తరాల వాళ్ళకి ఇది ఒక ఆదర్శప్రాయంగా ఉంటుందని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే.లలితమ్మ అన్నారు.అంగన్వాడి వర్కర్స్ను ఉద్దేశించి ఈ సమస్య మీ ఒక్కరిది కాదు, ప్రతి కార్మిక సంఘాలకు పోరాడి సాధించుకోగల నమ్మకం ఏర్పడింది. కాబట్టి పోరాడితే బానిస సంకెళ్లు తప్ప పోయేదేమీ లేదు అనే స్ఫూర్తితో ముందుకు నడవాలి. వెల్దుర్తి ప్రాజెక్టు నుంచి వరలక్ష్మి వెంకటేశ్వరమ్మ సుకన్య ఈదమ్మ శిరీష సుజాత రేణుక షమీనా సుమారు 200 మంది పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్ చేపట్టిన కర్నూల్ టూ టౌన్ పోలీసులు

**కర్నూల్ క్రైమ్ మేజర్‌న్యూస్ :**కర్నూలు పట్టణ పరిధిలోరోడ్డు ప్రమాదాలను నివారించడానికి కర్నూల్ జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు కర్నూల్ రెండో పట్టణ సీఐ ఇంతియాజ్ భాష ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీసులు కర్నూలు నగరంలోని ముఖ్యమై న ప్రదేశాలలో మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మోటా రు వాహనాల చట్టం ఉల్లంఘనల పై ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మౌర్య ఇన్ సెంటర్లో మోటారు వాహనాల పై ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుం డా నడుపుతున్న 10 మంది మైనర్లను పట్టుకోవడం అయినది. ఈ స్పెషల్ డ్రైవ్‌నందు ఆర్టీఓ అధికారులైన ఎంవిఐ పాల్గొనడం జరిగింది.



సదరు బండ్లకు 15000 రూపాయలు జరిమానా విధించడమైనది.

# సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టీడీపీ నాయకులు



**సూర్య దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం**

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోమంగళవారం కర్నూలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు బీటీనాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ కార్యదర్శి వై.నాగేశ్వరరా వుయాదవ్, కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆకెపోగు ప్రభాకర్ సూర్య తెలుగుదినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీటీనాయుడు మాట్లాడుతూ సూర్యుడు చీకటిని చీలుస్తూ వెలుతురుని ప్రసారం చేస్తున్నట్లు సూర్య పత్రిక కూడా సమాజంలో జరుగుతున్న అనేక అన్యాయాలను ప్రజల ముంగిటకు తీసుకవస్తూ అవినీతిపై, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. అదే విధంగా రానున్న కాలంలో సూర్య దినపత్రిక ఎన్నో కథనాలు రాసి ప్రజలను జాగృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నాగేంద్రకుమార్, ఎంవి. సాయి, కుంపటి క్రిష్ణయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, సూర్య దినపత్రిక కర్నూలు రూరల్ రిపోర్టర్ మధు పాల్గొన్నారు.

## జూటూరులో జగనన్న సురక్ష 2.0 కార్యక్రమం



**పాములపాడు మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని జూటూరు గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష 2.0 కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి మండల వైద్య అధికారిని నాగలక్ష్మి దేవి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.మందులు అందించారు ఎంపీడీవో గోపికృష్ణ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఎంతోమంది ముందుగానే వైద్యపరీక్షలు చేయించుకోవడం ద్వారా ముందస్తుగా జబ్బులు బయటపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలూరు సర్పంచ్ నాయిని సావిత్రమ్మ ఈ ఓ ఆర్ డి శ్రీనివాస నాయుడు, ఉపేంద్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌బికే కేంద్రాల పరిశీలన

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మండలంలోని బత్తలూరు కోట కందుకూరు గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాలను మంగళవారం నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, ఆళ్లగడ్డ ఏడిఏ రామ్మోహన్ రెడ్డిలు పరిశీలించారు.ఈసందర్భంగా ప్రతి పంటను ఈకేవైసీ చేయాలని, ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండాలని, పంట నమోదు కార్యక్రమం పూర్తిచేయాలని రైతు భరోసా కేంద్రం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఆదిమూలపు సతీష్



**సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం**

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలోని ఏ క్యాంపులో డాక్టర్ ఆదిమూలపు సతీష్, వైసీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కోట్ల హర్షవర్ధన్ రెడ్డి మంగళవారం సూర్య తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య దినపత్రికల ప్రజల సమస్యనలు, సమాజంలో జరుగుతున్న అనేక సంఘటనలను ఎప్పటి కప్పుడు కళ్లకు కట్టినట్లు అక్షర రూపంలో ప్రజల ముగింటకు తెస్తుంద న్నారు. ప్రజా సమస్యలపై ఎన్నో కథనాలు రాసి ప్రజలకు చేరువైందన్నారు.వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌యూలో ఏపీపీడీసీఎంఏ నిరసన ర్యాలీ

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**బీబీఏ, బీసీఏ, బీఎంఎస్ కోర్సుల ఏఐసీటీఈ నోటిఫికేషన్ హ్యాండ్ బుక్ నిబంధలను వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ డిగ్రీ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ నిరసన తెలిపింది. మంగళవారం రాయలసీమ యూనివర్సిటీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసిటిఈ నుంచి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలను కాపాడాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తిని కాపాడాలని కోరారు. అనంతరం యూనివర్సిటీలో రెక్టార్ కృష్ణారెడ్డికి వినతపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంధ్రప్రదేశ్ ప్రైవేటు డిగ్రీ కళాశాల మేనేజ్‌మెంట్ ఫైనాన్స్ సెక్రటరీ గుర్రాల వెంకటరెడ్డి, షోరీలురెడ్డి, వేణుగోపాల్‌చారి, పౌల్‌నూసి పాల్గొన్నారు.

# వ్యక్తిగత సహాయకుని తల్లి మృతి

**భూమా అఖిలప్రియ సంతాపం**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి భూమా అఖిలప్రియ వ్యక్తిగత కార్యదర్శి మోహన్ తల్లి సారమ్మ మృతి చెందారు. ఆమె మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే మంగళవారం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఎస్.లింగందిన్నె గ్రామానికి వెళ్లి సందర్శించారు. పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## 24న క్రిష్ణగిరి మండల సర్వసభ్య సమావేశం

**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** ఈ నెల 24న క్రిష్ణగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంఛార్జీ ఎంపిడిఓ ఎస్.రామస్వామి తెలిపారు.మండల పరిషత్ అధ్యక్షులు డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపిటీసీ సభ్యులు,కో ఆప్షన్ మెంబర్లు, జడ్పిటీసీ సభ్యులు హాజరు కావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## కడుపునొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని పెద్దపడఖానాలో నివాసముంటున్న పుష్ప(26) అనే మహిళ కడుపు నొప్పి తాళలేక ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరా లమేరకు.. పుష్పకు మహేష్‌తో 10ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు సంతానం. గత ఏడాది నుంచి కడుపునొప్పితో బాధపడుతోంది. దీంతో జీవితంపై విరక్తి మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన బంధువులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సంఘటనపై పుష్ప తల్లి మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

## నాటుసారా కాస్తే..రౌడిషీట్ ఓపెన్ చేస్తాం

**– నాటుసారా స్థావరాల పై దాడులు**



**నాటుసారా బట్టీని ధ్వంసం చేస్తున్న ఎస్ఐ నారాయణ రెడ్డి**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నాటుసారా తయారుచేసిన, విక్రయించిన, రవాణ చేసినా అలాంటి వారిపై రౌడిషీట్ నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, ఆత్మకూరు ఎస్‌డిపిఓ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సిఐ నాగభూషణ్ ఆధ్వర్యంలో ఎస్ఐ నారాయణ రెడ్డి నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. మండల పరిధిలోని నల్లకాల్వ గ్రామ పొలిమేర ప్రాంతంలో దాడులు నిర్వహించి 800 లీటర్ల బెల్లపు ఊట, బట్టిని ధ్వంసం చేసి 15లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణ రెడ్డి మాట్లాడుతూ నాటుసారా తయారి చట్టరీత్యనేరమని, జీవనోపాధిగా సారాను ఎంచుకొని సమాజంలో గౌరవాన్ని కోల్పోవద్దని అన్నారు.గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఉండాలన్నా గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొన్నాలన్నా నాటుసారా లేని గ్రామంగా త యారు చేసుకోవాలన్నారు. సారా అమ్మడం, తయారు చేయడం , రవాణ చేయడం మానుకోని సమాజంలో ఉన్నతంగా జీవించాలనిఅన్నారు.చట్టాన్ని ఉల్లంఘించి అసాంఘీక క్యార్యక్రమాలు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, సారా కాసినా, తయారు చేసిన, రవాణ చేసిన రౌడిషీట్ ఓపెన్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన పిల్లలు



**తల్లి మృతదేహం వద్ద రోధిస్తున్న పిల్లలు**

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోన ఎస్సీ కాలనీకి చెందిన కుమార్ ప్రశాంతమ్మల దంపతులకు ముగ్గురు కుమారులు. వీరు మైనర్లు తండ్రి గత 5 సంవత్సరాల క్రితం మృతి చెందగా, తల్లి ప్రశాంతమ్మ మంగళవారం మృతి చెందింది. వీరికి ముగ్గురు రాజేష్, రాకేష్, రాహుల్ సంతానం ఉన్నారు. గత కొద్ది రోజుల క్రితం ప్రశాంతమ్మ కూలీ పని చేసుకుంటూ, ముగ్గురు పిల్లలను పాఠశాలలో చదివించేది. తల్లి మృతి చెందడంతో ముగ్గురు పిల్లలు అనాధులుగా మిగిలారు. వీరు దిక్కుతోచని స్థితిలో మిగిలారు. వీరిని ఆదుకోవాలని ఏపి ఎమ్మార్పిఎస్ నాయకులు రంగన్న, దానియేల్, రాజు, జైపాల్, తదితరులు తెలిపారు. ఆసరా కొరకు పిల్లలకు ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న హెచ్.ఎం. కోటయ్య**

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హెచ్‌ఎం కోటయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, రాజశేఖర్ రెడ్డి ,మహబూబ్ బాషా, సహదేవ రెడ్డి ,పిడి దాదా పీర్, చంద్రమోహన్ రాజు,కళ్యాణీ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# మంచి మనసుతో నన్ను ఆశీర్వదించండి..ఎమ్మెల్యే గంగుల నాని

**మంచి సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌దే**
**చంద్రబాబు బూటకపు హామీలను నమ్మవద్దు**
**రెడ్ బుక్ పేరుతో లోకేష్ అధికారులను బెదిరిస్తున్నారు..**



పొదుపు మహిళలకు ఆసరా చెక్కు అందజేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ దేనని,రాబోయే ఎన్నికల్లో మంచి మనసుతో మరోసారి నన్ను ఆశీర్వదించాలని శాసనసభ్యులు గంగుల నాని అన్నారు. మంగళవారం ఆసరా నాలుగో విడత కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గంగుల నాని మాట్లాడుతూ వైయస్సార్ ఆసరా పథకం పొదుపు మహిళలకు ఒక వరం అన్నారు. చెప్పిన సమయంలో మీ ఖాతాలలో వడ్డీ సొమ్మును జమ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దేని అన్నారు. గత ప్రభుత్వాలకు ఇప్పుడు ప్రభుత్వానికి ఉన్న తేడాను మీరు గమనించాలని ఆయన కోరారు. ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలో నాలుగు సంవత్సరాల కాలంలో పొదుపు మహిళలకు 31.50 కోట్ల వడ్డీని మాఫీ చేయడం జరిగిందిన్నారు. కరోణా సమయంలో ఇబ్బందులు ఎన్ని ఉన్నను కూడా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి అన్ని పథకాలు ప్రజలకు అందేలా చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అబద్ధపు హామీలను చెబుతున్నారన్నారు. చంద్రబాబు ప్రతి వర్గాన్ని మోసం చేశారని గంగుల ఆరోపించారు. లోకేష్ రెడ్ బుక్ పేరుతో అధికారులను బెదిరిస్తున్నారన్నారు. ఆనాడు వైయస్సార్, ఈనాడు వైయస్ జగన్ తప్ప ఏ ప్రజలకు మంచి చేయలేదన్నారు. 2019 పాదయాత్రలో ఎన్నికల హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక తూచా తప్పకుండా అన్ని సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేనని గంగుల అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, ప్రజలు ఎవరి పని వాళ్లు ప్రశాంతంగా చేసుకుంటున్నారని, ఇబ్బందులకు గురి చేసే వారిని మీరు దూరం పెట్టాలన్నారు. మంచి మనసుతో నన్ను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గంగుల నాని ప్రజలను కోరారు. రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వారు వారి ఖాతాల్లో వడ్డీ సొమ్మును జమ చేయడం జరిగిందన్నారు. ఏ ప్రభుత్వం మంచి చేసిందో మీరే ఆలోచించాలని ఆయన ప్రజలను కోరారు సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాల్లోనే మీ పనులన్నీ జరిగేలా వైకాపా ప్రభుత్వం చేయడం జరిగిందన్నారు. ప్రజలందరికీ మంచి చేసే మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, మన శాసనసభ్యులు గంగుల నానిని ఆశీర్వదించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ ఖాన్, కమిషనర్ రమేష్ బాబు, మెప్మా అధికారులు, వైకాపా నాయకులు గోపవరం నరసింహారెడ్డి, కేడిసిసి బ్యాంక్ డైరెక్టర్ సింగం వెంకటేశ్వర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ నాసర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ రమేష్ గౌడ్, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, గ్రామ ఐక్య సంఘం నాయకురాలు నాగేశ్వరమ్మ, కౌన్సిలర్ వరాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె స్థానిక టీడీపీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బీసీ ఇందిరమ్మల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ దంపతులు నారా లోకేష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగళంతో టీడీపీ శ్రేణులను చైతన్య పరిచి ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వారికి భరోసా ఇస్తూ ఆంధ్ర ప్రదేశ్ ప్రజల భవిష్యత్తు కోసం అహర్నిషలు శ్రమిస్తున్నా యువనేత నారా లోకేష్ అని కొనియాడారు. తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ తమ సమర్ధతను చాటుకున్నారు. తెలుగుదేశం పార్టీ భావి రథసారధిగా ఇంకా ఎన్నో అత్యున్నత పదవులు చేపట్టాలని



కేక్ కట్ చేస్తున్న బీసీ దంపతులు

ఆయన ఆకాంక్షించారు.

# విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రభుత్వం-గుండం శేషిరెడ్డి



విద్యార్థులకు ట్యాబులను అందజేస్తున్న గుండం శేషిరెడ్డి

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి అన్నారు. మంగళవారంనాడు బనగానపల్లె మండల పరిధిలోని పలుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం మంజూరు చేసిన ట్యాబుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మొత్తం 86మంది విద్యార్థినీ విద్యార్థులకు గుండం శేషిరెడ్డి చేతులమీదుగా ట్యాబులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. నాడు - నేడు ద్వార పాఠశాలలను ఆధునీకరించి కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. అంతేకాకుండా విద్యా ప్రమాణాలు పెంచుతూ నాణ్యమైన విద్యను అందిస్తూ 15వేలు విలువ చేసే ట్యాబులను అందజేసి బైజూస్ ద్వార 30వేలు విలువ చేసే సబ్జెట్ కటెంట్ కూడా అందిస్తున్నారని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న మౌళిక సదుపాయలను సద్వినియోగం చేసుకొని బాగా చదివి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గౌరీ శంకర్, శ్రీనివాసులు, పుల్లారెడ్డి, జగదీష్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే జగనన్న ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** మహిళా సాధికారతే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గంగాటి శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం టీటీడీ కళ్యాణ మండపంలో 4వ విడత ఆసరా విడుదలైన 719 సంఘాలకు 6,994 సభ్యులకు రూ. 3.72కోట్ల చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన ప్రకారం పొదుపు మహిళలకు 25,571 కోట్ల అప్పును అధికారంలోకి రాగానే నాలుగు దఫాలుగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలు కేక్ కట్ చేసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, వెలుగు ఏపీఎం, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు, జెడ్పిటీసీ, మండల కన్వీనర్, వైస్ ఎంపిపి, ఎంపిటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్షతోనే ఆరోగ్యం



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో చికిత్సలు నిర్వహిస్తున్న వైద్యులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోనేలంపాడు సచివాలయ పరిధిలోని, నేలంపాడు రాంపల్లి గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం మండల వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ ప్రత్యేక వైద్యులను జిల్లా పరిషత్ పాఠశాల లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముత్యాలపాడు సచివాలయ పరిధిలోని చక్రవర్తులపల్లె,ఎంతాండా గ్రామాల ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ శిబిరంలో అనేక రకాల వ్యాధులకు ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్లు, సురేష్, లోకేష్ కంటి వైద్యనిపురాలు, సౌజన్య ఎంపీహెచ్వో వెంకటేశ్వర్లు సిహెచ్ఓఏఎన్ఎమ్ లు ఇ వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పరిస్థితి విషమంగా ఉన్న కొంతమంది రోగులను మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం ఆళ్లగడ్డ నంద్యాల ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరిగింది. ప్రభుత్వం సరఫరా చేసే కంటి అద్దాలను ఉచితంగా రోగులకు అందజేయడం జరిగింది. ఈ శిబిరంలో 403మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మహిళలు 214, పురుషులు189, మెరుగైన వైద్య పరీక్షల నిమిత్తం నంద్యాల ఆళ్లగడ్డ ఆసుపత్రికి తరలించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతాపరెడ్డి,పంచాయతీ కార్యదర్శి సబియా బేగం, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వెంకటమ్మ రామలింగారెడ్డి, డాబర్ స్టంట్ శ్రీనివాస్ నాయక్, ఫార్మసిస్ట్ రాజేష్ భాగ్యలక్ష్మి బాయ్, రఘురామిరెడ్డి నారాయణరెడ్డి, నాగేశ్వరరావు కొండారెడ్డి, డిష్ భాషలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 24 నుండి నియోజకవర్గాల పర్యటనలు



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి నంద్యాల పర్యటన సందర్భంగా జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ మరియు ఏఐసీసీ పార్లమెంట్ అబ్జర్వర్ బండి జక్కరాయ్య నంద్యాల పార్లమెంట్ పరిధిలోగలఅన్నినియోజకవర్గాలలో ఈనెల 24 నుంచి 26వ తేది వరకు పర్యటనలు చేయనున్నారు.ఈనెల 24వతేదిన, శ్రీశైలం నియోజకవర్గం, నందికొట్కూరు నియోజకవర్గం ఈనెల 25వతేదిన, డోన్ నియో జకవర్గం, బనగానపల్లె నియోజకవర్గం, ఆళ్లగడ్డ నియోజకవర్గం ఈనెల 26వ తేదీన, నంద్యాల నియోజకవర్గం, పాణ్యం నియోజకవర్గంలో పర్యటిస్తారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ,కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తరలివచ్చి నియోజకవర్గ పర్యటనలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహయాదవ్ పిలుపునిచ్చారు.

## వైసీపీ నేతల గుండెలలో దడ పుట్టించిన నేత నారాలోకేష్



నారాలోకేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** వైసీపీ నేతల గుండెలలో దడ పుట్టించిన నాయకుడు నారా లోకేష్కే దక్కుతుందనిమాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ జన్మదిన వేడుకలు టీడీపీనాయకులు ఘనంగా జరుపుకున్నారు. బస్టాండ్ ప్రాంగణం, టీడీపీ కార్యాలయాలలో మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి కేక్ కట్చేసి లోకేష్ 41 వ జన్మదిన వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యవగళం పాదయాత్రతో ప్రజాసమస్యలను దగ్గర ఉండి చూసి వాటి పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్నాడని ఆయన అన్నారు. ప్రస్తుతం వైసీపీ నేతలకు లోకేష్ అంటే వనుకుపుడ తుందని బీవీ అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ విజయం సాదించడం ఖాయమ న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు టీడీపీ కన్వీనర్ నజీరాసాహెబ్, తిరుపతయ నాయుడు, నూరహమ్మద్, రమేష్నాయుడు, రంగస్వామినాయుడు, భారతం రహంతుల్లా, పక్రుద్దీన్, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, మదీనా, కులుమాల రాముడు, మిన్నల్ల, బడేసా, రామాంజినేయలు, శ్రీధర్ పాల్గొన్నారు.

# నేతాజీ యువతకు ఆదర్శం



**నంద్యాల టౌన్, మేజర్ న్యూస్:** నేతాజీ యువతకు ఆదర్శమని ఇండియన్ యూనియన్ ముస్లీం లీగ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ సలాం మౌలానా పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ఉన్న ఐయూయంఎల్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ సలాం మౌలానా మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జీవితం యువతకు ఆదర్శం అని పేర్కొన్నారు.దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు.ఉపాధ్యక్షులు హర్షద్ హుస్సేన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఫీ దిన్ మౌలానా జానో జాగో జాతీయ కార్యదర్శి సయ్యద్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డలో నేతాజీ జయంతి వేడుకలు


నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** భారత స్వాతంత్ర సమరయోధుడు, జైహింద్ స్ఫూర్తి దాత, ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి ఆళ్లగడ్డ ప్రైవేట్ పాఠశాలల సంఘం నంద్యాల డివిజన్ అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఆళ్లగడ్డ పట్టణంలోని లోని ప్రజ్ఞ హైస్కూల్లో చైర్ పర్సన్ హేమలత రెడ్డి ఆధ్వర్యంలో హెచ్ ఎమ్ భాష, ప్రైమరీ ఇన్చార్జి ఈశ్వర్, అధ్యాపకులు కృష్ణయ్య, మాధవి, భవన, రాఘవి, పిఈటి రాజులు విద్యార్థులతో కలిసి నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమీర్ భాష మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో సమరయోధులలో జయంతి తప్ప వర్ధంతి లేని నాయకుడు సుభాష్ చంద్రబోస్ జైహింద్ స్ఫూర్తిదాత ఆజాద్ హింద్ ఫౌజ్ దళపతి అన్నారు.

# వైసిపి నుంచి టిడిపిలోకి వరుస చేరికలు..



**డోన్ ,మేజర్ న్యూస్ :** డోన్ నియోజకవర్గంలో వైసీపీ నుంచి టిడిపి లోకి వలసల జోరు కొనసాగుతూనే ఉంది. మంగళవారం స్థానిక పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన 25 కుటుంబాలు వైసీపీ నివీడి టిడిపిలో చేరగా, ఓబులాపురం గ్రామంలో 25 వైసీపీ కుటుంబాలు టిడిపిలో చేరాయి. వైసీపీ నుంచి టిడిపిలో చేరిన వారికి ధర్మారం సుబ్బారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు కష్టమొస్తే అర్ధరాత్రి అయినా సరే తాను అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. మరో రెండు నెలల్లో వైసిపి అరాచక పాలనకు శుభం కార్డు పడబోతుందని ఏ ఒక్క కార్యకర్త ఎవరికి భయపడాల్సిన పనిలేదని పేర్కొన్నారు.కొత్తపల్లి గ్రామానికి చెందిన సుధాకర్, రామాంజనేయులు, చంద్ర, జనార్ధన్, అర్జున్,భాషా, నాగూర్ తదితరులతోపాటు, ఓబులాపురం గ్రామానికి చెందిన గొల్ల వెంకటరాముడు, గొల్ల భాస్కర్, ప్రసాద్, శ్రీనివాసులు, రంగస్వామి, వడ్డే రమేష్ ,వడ్డే సూరి, వడ్డే రాకేష్,చాకలి గిరి తదితర కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఆయా కార్యక్రమాలలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్ , మండల టిడిపి అధ్యక్షుడు వెంకటనాయుని పల్లె శ్రీనివాసుల యాదవ్, యాపదిన్నె సర్పంచ్ రామ్ రెడ్డి, గోసానిపల్లె మల్లయ్య ,మిద్దె పల్లె గోవిందు ,ఎద్దు పెంట ఈశ్వరయ్య ,అబ్బిరెడ్డిపల్లె గోవిందు, కన్నప్ప కుంట మధుసూదన్ రెడ్డి ,కోచెరువు రామాంజనేయులు, ఐటిడిపి పీరా,చనుగొండ్ల కాశి, గుండాల జగన్, బబ్లు యాదవ్,చిన్న కాంతు పాల్గొన్నారు.

# కప్పల్‌నగర్‌లో టీడీపీ నగరమా మేలుకో కార్యక్రమం


ప్రజలతో మాట్లాడుతున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలు నగరంలోని 45 వవార్డు కప్పల్‌నగర్‌లో మంగళవారం తెలుగుదేశం పార్టీ నగరమా మేలుకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి టీజీభరత్, నగర అధ్యక్షుడు నాగరాజుయాదవ్ పాల్గొన్నారు. వార్డులోని ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. నారాలోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకన్న, అబ్బాస్, రవి, రామాంజనేయులు, గున్నామార్క్, ఉదయ్, నాగరాజు, సుందరరాజు, రాజ్‌కుమార్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలు డీసీసీ నూతన కార్యవర్గం జాబితా విడుదల


జాబితాను విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** కర్నూ లు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గం జాబితాను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబురావు విడు దల చేశారు. మంగళవారం నగరం లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్య క్షుడు మల్లికార్జునఖర్గే, పీసీసీ నూతన అధ్యక్షురాలు వైఎస్.షర్మిలమ్మ ఆదేశాల మేరకు కర్నూలుజిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రకటించా మన్నారు. ఈ కమిటీలో 8మంది ఉపాధ్యక్షులు, 9మంది ప్రధాన కార్యదర్శులు, 11మంది కార్య దర్శులు, 23మంది సహాయ కార్యదర్శులతో మొత్తం 52మందిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు వైసీపీ ప్రభుత్వానికి పట్టవు..మాజీ ఎమ్మెల్యే బీవీ


గోనెగండ్లలోని మహిళలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** నిరుపేదలు, ప్రజాలసమస్యలు వైసీపీ ప్రభుత్వంకు పట్టవని కేవలం రాజకీయాలు మాత్రమే వైసీపీకి పదుతుందని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్ష ుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం మూడవ రోజు రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని అచ్చుకట్లవీధి, కిందిగేరి, ముస్లీం కాలనీ, చింతమునిస్వామి దేవాలయం వీదిలో నిర్వహించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ అనే కార్యక్రమం చేపట్టారు. అంతకు ముందు ఆయన పార్టీ జెండాను గ్రామంలో ఎగుర వేశారు. గ్రామల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు, నిరుద్యోగులకు, యువతకు మహిళలకు చేసే అభివృద్ధి పనులను గురించి వారికి వివరించారు. గ్రామ ప్రధాన కూడళ్లలో ప్రజల నుద్దేశించి బీవీ ప్రసంగిస్తూ సీఎం జగన్ పాలనలో గ్రామాలలో అభివృద్ధి శూన్యమైందన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో తాగ నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. అయినపట్టికి సమస్యను పరిష్కరించేందుకు అధికార పార్టీ నాయకులు మందుకు రాకపోవడం దారుణం అన్నారు. రైతులకు వైసీపీ పాలనలో తీవ్రఅన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులకు నిధులు విడుదల అయినప్పటికి జగన్ రివర్స్ టెండర్ పెట్టి నిధులను మొత్తం మళ్లించాడని ఆయన తెలిపారు. రాయలసీమ అభివృద్ధి చెందాలంటే ఆర్డీఎస్, గుండ్రేవుల, వేదవతి, ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమలో తాగు, సాగు నీటికి ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఎమ్మిగనూరు, కోడుమూడు, మంత్రాలయం, కర్నూలు నియోజవర్గాలు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. 2024లో టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం. 18 ఏళ్ల దాటిన మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగులకు నెలకు రూ.3000 ప్రతి గ్రామానికి తాగునీరు, రోడ్ల సమస్య లేకుండా చూస్తామని బీవీ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, తిరుపతయ్య నాయుడు, రమేష్ నాయుడు, రంగస్వామి నాయుడు, రాంపురం రఫిక్, నూర్ అహమ్మద్, భారతం రామ్ తుల్లా, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, బడేసాబ్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీతోనే బీసీల సంక్షేమం సాధ్యం – మాజీ ఎమ్మెల్యే బీసీ


జయహో బీసీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**బనగానపల్లెమేజర్,న్యూస్:** టీడీపీతోనే బీసీల సంక్షేమం సాధ్యమవుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంజామల టౌన్ నందు జయహో బీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల సైకో సి.ఎం పాలనలో 75 మంది బీసీ నేతలు హత్యలకు గురవ్వడమే కాకుండా 5వేలమంది బీసీలపై దాడులు జరిగాయని తెలిపారు. నా బీసీ నా బీసీ అంటూ ముఖ్యమంత్రి జగన్ బీసీల వెన్ను విరుస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నాయకుల చేతిలో బీసీలు హత్యలకు గురవుతున్నారని ఆరోపించారు. కొలిమిగుండ్ల మండలం చింతలాయపల్లె గ్రామానికి చెందిన వడ్డె సుబ్బరాయుడు అనే వ్యక్తిని అతి కిరాతకంగా హత్య చేశారని బనగానపల్లె మండలం చిన్నరాజుపాలెంకు చెందిన ఉమ్మడి దస్తగిరి గుర్రమ్మలపై వైసీపీ నాయకులు దాడి చేసి తిరిగి వారిమీదే అక్రమ కేసులు బనాయిస్తే స్థానిక ఎస్.ఐ అధికార పార్టీ తొత్తుగా మారి గుర్రమ్మ మరణానికి కారణమయ్యారని ఆరోపించారు. ఇలాంటి హత్యలు దాడులు వైసీపీ పాలనలో ఎన్నో జరిగాయని ఆయన తెలిపారు. అలాగే 76వేల కోట్లు బీసీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారని 30కి పైగా సంక్షేమ పథకాలను రద్దు చేశారని రాష్ట్రంలో 14లక్షల ఎకరాల అసైన్డ్ భూములు కబ్జాకు గురయ్యాయని అందులో అత్యధిక మంది బీసీలే ఉన్నారన్నారు. బీసీలకు రాజకీయ చైతన్యం కల్పించిన ఘనత నందమూరి తారకరామారావుదేనని ఆ తరువాత ఎన్నో సంక్షేమ పథకాలతో బీసీలకు వెన్నుదన్నుగా నిలిచింది చంద్రబాబునాయుడేనని తెలిపారు. బీసీలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేశారని సంక్షేమ పథకాలకు అదనంగా సబ్‌ప్లాన్ ద్వారా 36475కోట్ల రూపాయలు మరియు 4.20 లక్షల మందికి ఆదరణ పథకాలను బీసీ కార్పొరేషన్ ద్వారా అందించి అందుకు 3700 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. అసమర్థ సిఎం అధికారంలోకి వచ్చి వీటన్నింటిని ఎత్తివేశారని బీసీలకు భద్రత రక్షణ కోసం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే నూతన చట్టాన్ని తీసుకొస్తుందని అందరూ కలిసి తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని వారు తెలిపారు.

# వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరగడం లేదు: కార్పొరేట్ కైపా పద్మలతారెడ్డి


మాట్లాడుతున్న కైపా పద్మలతారెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరగడం లేదని గ్రహించి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు 17వవార్డు కార్పొరేటర్ కైపా పద్మలతారెడ్డి అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ సమయంలో ఇటీవల ఆమె వైసీపీ వీడి టీడీపీలో చేరారు. మంగళవారం నగరంలోని మౌర్య ఇన్‌లో తన అనుచరులను ఆమె తెలుగుదేశం పార్టీలో చేర్పించారు. టీజీ భరత్ వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కైపా పద్మలతారెడ్డి మాట్లాడుతూ రానున్న తెలుగుదేశం ప్రభుత్వంలోనైనా కర్నూలు అభివృద్ధిలో పాలు పంచుకుందామన్న ఉద్దేశ్యంతో ఎంతో ధైర్యం చేసి వైసీపీని వీడి టీడీపీలో చేరినట్లు స్పష్టం చస్తశారు. వచ్చే ఎన్నికల్లో టీజీ భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ మరికొద్దిరోజుల్లో తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు. దుర్గ, లత, నరసింహ, రమణ, మధు, రాయల్ మధు, కైపా రామక్రిష్ణారెడ్డి, రామక్రిష్ణ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

# తెలుగుదేశం ప్రభుత్వంలోనే బీసీలకు న్యాయం: గౌరుచరితారెడ్డి

**ఓర్వకల్లు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వంలోనే బీసీలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జయహో బీసీ సభ టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరు చరితారెడ్డి, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ హాజరయ్యారు. టీడీపీ నాయకులు వారికి ఘనస్వాగతం పలికారు. ముందుగా ఆంజనేయస్వామి, సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అరాచకాలు పెరిగిపోయాయన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే బీసీలకు సముచిత స్థానం వస్తుందన్నారు. పాణ్యం గడ్డపై టీడీపీ జెండా ఎగురవేద్దామన్నారు. అనంతరం నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విశ్వేశ్వరరెడ్డి, రామాంజనేయులు, పాలకొల్లు సుధాకర్‌రెడ్డి, గుట్టపాడు మోహన్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు విజయ్, వివిధ గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



సూర్య

బుధవారం | 24 జనవరి 2024

# పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష ధ్యేయమని మారెళ్ళ సర్పంచ్ సలహాదారుడు, సచివాలయ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళరరాం మారెళ్ళ గ్రామంలో వైఎస్ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ వైద్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. అనంతరం వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ వైద్యశిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్యపరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో అప్తాలిక్ అసిస్టెంట్ హనుమంతరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంకాలప్ప, సరోజమ్మ, సూపర్‌వైజర్లు వెంకటరామయ్య, నాగమ్మ పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ



కిట్లను అందజేస్తున్న ఎంపీపీ బుడ్డారెడ్డి యశశ్వినీ

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో ఆడుదాం ఆంధ్ర కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా మహానంది మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు నియోజకవర్గ స్థాయిలో ఆడేందుకు కిట్లను అందజేశారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బుడ్డారెడ్డి యశశ్వినీ, జడ్పీటీసీ మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ శివనాగజ్యోతిలు క్రీడాకారులకు కిట్లను అందజేశారు. ప్రతిఒక్కరు నియోజకవర్గ స్థాయిలో రాణించాలని అభినందించారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖోఖో కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగసంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ఎంపీ టికెట్ మాజీ జడ్పీ ఛైర్మెన్ బత్తినకు ఇవ్వాలి



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** కర్నూలు పార్లమెంటు టీడీపీ టికెట్‌ను మాజీ జడ్పీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడకు ఇవ్వాలని మాజీ ఎంపీపీ లింగమ్మ, భర్త హనుమంతు, మాజీ సర్పంచ్ పక్కీపర్ప, టీడీపీ నాయకులు ఎర్రలింగన్న, చౌడప్పలు కోరారు. మంగళవారం కడమకుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూలు పార్లమెంటు పరిదిలో ఎక్కువగా బీసీలు ఉన్నారని, కురువ సామాజిక వర్గానికి చెందిన వారు అధికంగా ఉన్నారన్నారు. కావునా కురువ సామాజిక వర్గానికి చెందిన బత్తిన వెంకటరాముడుకు ఎంపీ టికెట్ ఇస్తే విజయం సులభంగా ఉంటుందన్నారు. జిల్లాలో బత్తినకు మంచి పేరు ఉందన్నారు. కావునా ఆయనకు కర్నూలు ఎంపీ టికెట్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లపై పరిశీలన



పోలింగ్ బూత్ లను పరిశీలిస్తున్న డిఎస్పీ శ్రీనివాసరెడ్డి

**హోలహర్వి, మేజర్‌న్యూస్:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలింగ్ బూత్ ఏర్పాట్లను పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. మంగళవారం మండలంకేంద్రమైన హోలహర్వి జడ్పి పాఠశాలలో పోలింగ్ బూత్ గదులను కరెంటు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలింగ్ బూత్ లలో వెలుతురు ఉండేలా లైట్ల ను వేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఎస్సై నాగేంద్ర ప్రసాద్, కానిస్టేబుల్ గోవర్ధన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యురాలిని తొలగించాలని గ్రామస్తుల ఫిర్యాదు

### ఆసుపత్రిలో విధులు నిర్వహించడం లేదని ప్రజలు ఆరోపణ

### విచారణకు పంపిన జిల్లా కలెక్టర్



గ్రామస్థులతో మాట్లాడుతున్న డాక్టర్ సత్యవతి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శాంతి విధులకు సక్రమంగా రావడం లేదని ప్రజలు జిల్లా కలెక్టర్ సృజన కు పిర్యాదు చేశారు.మంగళవారం జిల్లా కలెక్టర్ విచారణ కమిటీని పంపగా డిప్యూటీ డిఎం హెచ్‌ఓ సత్యవతి,డాక్టర్ మురళిలు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులను, ప్రజలను విచారించగా ప్రజలు డాక్టర్ శాంతి పై ఫిర్యాదు చేశారు.విధులకు హాజరు కాకుండా, ఆసుపత్రికి రాకున్నా వచ్చినట్లు రికార్డులలో సంతకాలు చేస్తూ ఇటు ఉన్నతా ధికారులను, ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు భూపేష్, రంగన్న, చంద్రకాంత్‌రెడ్డి, విశ్వ, రంగన్న, చౌడప్ప, కాంతప్ప, ప్రజలు పాల్గొన్నారు.

### నారా లోకేష్ జన్మదిన సందర్భంగా

# శ్రీశైలంలో ప్రత్యేక పూజలు

### - మల్లన్నకు అభిషేకం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బుడ్డా

### - టిడిపి, జనసేన కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న మాజీ ఎమ్మెల్యే

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా మంగళవారం శ్రీశైలంలో నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారికి కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించుకొని అమ్మవారిని దర్శించుకున్నారు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకి,లోకేష్ బాబుకి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే తెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు.అనంతరం అతిథిగృహం వద్ద టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కాతా రామిరెడ్డి, జీవుల నాయక్,శ్రీనివాసరెడ్డి, రమణ,జనసేన పార్టీ జిల్లా



నారా లోకేష్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

కార్యనిర్వహణ కార్యదర్శి రౌతు అశోక్ కుమార్,మండల నాయకులు వెంకట్,సాయిరాం తదితరులు ఉన్నారు.

**శ్రీశైలం, పాతాళగంగ మెట్ల వద్ద బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**

శ్రీశైలం పాతాళగంగ మెట్ల మార్గంలో బాబు షఉరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఆయన వెళ్లి ఆయన టిడిపి ఆరు గ్యారెంటీలను వైసిపి ప్రజా వ్యతిరేక పాలన గురించి ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని,టిడిపి జనసేన అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,అభివృద్ధి సాధ్యపడుతుందని పేర్కొన్నారు.

# మల్లన్నను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజన్న



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను మంగళవారం వేకువజామున నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి దర్శించుకున్నారు.ఆలయ రాజగోపురం వద్ద ఆయనకు అధికారులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు.టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదిన సందర్భంగా బుడ్డా రాజన్న స్వామివారికి అభిషేకం వంటి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం అమ్మవారి ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనలు వల్లించగా అధికారులు శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలు, జ్ఞాపికతో ఆయనను సత్కరించారు. ఆయన వెంట టిడిపి నాయకులు ఉన్నారు.

# వైసీపీ ప్రభుత్వ హామీతో అంగన్‌వాడీల సమ్మె విరమణ

### విధుల్లో చేరిన అంగన్‌వాడీలు

**ఆలూరు, మేజర్‌న్యూస్:** అంగన్ వాడిల 42 రోజుల దీక్షల ఫలితంగా ప్రభుత్వం వారి డిమాండ్ లను ఒప్పుకోవడంతో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె విరమిస్తున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కెపి.నారాయణస్వామి, అంగన్‌వాడి నాయకులు భారతి, ప్రభావతి, పుష్పవతి, సుజాత, రాజేశ్వరి, రత్నమ్మ, బాలరంగమ్మ, జయశ్రీ తెలిపారు. మంగళవారం ఆలూరు లోని సమ్మె విరమణ శిబిరంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వంతో చర్చలు సఫలం కావడంతో సిఐటియు అద్వార్యంలో 42 రోజుల సమ్మెలో వివిధ నిరసన కార్యక్రమాల పోరాటాలతో పాలకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజల దృష్టికి తీసుకెళ్లిన సిఐటియు నాయకులు, పత్రిక, ఎలక్ట్రానిక్ మీడియాకు, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఒప్పుకున్న డిమాండ్ లను తక్షణమే జిఓలు



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న అంగన్‌వాడీలు

అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు షాకీర్, క్రిష్ణ, వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ నాయకులు మైన, గోవర్ధన్, ఆర్టిసి యూనియన్ నాయకులు దాదా పీర, లైబ్రరీ మాజీ చైర్మన్ రామూర్తి, ఆలూరు ప్రాజెక్టు అంగన్‌వాడి వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**హోలహర్వి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన హోలహర్వి లో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం హోలహర్వి లో టిడిపి నాయకులు మారుతి, వెంకటేష్‌రెడ్డి, హనుమంతరెడ్డి, నాగరాజుల ఆధ్వర్యంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రమేష్, నాగప్ప, మంగలి సురేష్, అజప్ప, రంగముని, కుమార్ పాల్గొన్నారు.

# స్థానికేతరులు నా ఆత్మ గౌరవాభిమానాన్ని దెబ్బ తీశారు

### - నేడు పట్టణంలో ఆత్మగౌరవ యాత్ర

### - ప్రజల్లోకి వెళ్ళి బలాన్ని నిరూపించుకుంటా

### - జడ్పీటీసీ గోకుల్ కృష్ణారెడ్డి

**నంద్యాలకల్చరల్, మేజర్‌న్యూస్:** స్థానికేతరులు నా ఆత్మ గౌరవాభిమానాన్ని దెబ్బతీశారని.. స్థానికులకు ఒక విలువ ఉండాలన్నదే నా బాధ... నా ఆవేదన అని... అందుకే బుధవారం పట్టణంలో ఆత్మగౌరవ యాత్రను చేపట్టినట్లు నంద్యాల మండల జడ్పీటీసీ గోపవరం గోకుల్‌కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లోని సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గోకుల్ మాట్లాడుతూ తాను రాజకీయంగా పెద్ద కుటుంబం నుంచి వచ్చినా స్థానికేతరులు అందరి సమక్షంలో హేళన చేయడంతో నా ఆత్మాభిమానం దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేసిందని వైసీపీ కుటుంబంపై ఉన్న ప్రేమ, అభిమానంతో సర్దుకుని పోతున్నానని బాధాతప్త హృదయంతో పేర్కొన్నారు. అందుకే తాను ఆత్మగౌరవ యాత్రతో ప్రజల ముందుకు వెళ్లి స్థానికేతరులతో తాను పడ్డ ఇబ్బందులను వివరిస్తానని తెలిపారు. పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి ఉదయం 9గంటలకు ప్రారంభమవుతందని తెలిపారు. ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి మెయిన్‌బజార్, గాంధీచౌక్‌తో పాటు పాత పట్టణంలో తిరుగుతానని చెప్పారు. స్థానికుడిగా ప్రజల్లోకి పోయి బలాన్ని నిరూపించుకుంటామని యాత్రను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ఒక ప్రణాళిక ప్రకారం అన్ని విషయాలు బయటపెడతానని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గోకుల్‌కృష్ణారెడ్డి

డ్రోన్ యంత్రాలపై

## రైతులు అవగాహన కలిగి ఉండాలి : ఏఓ



డ్రోన్ వాడకాన్ని ప్రయోగాత్మకంగా రైతులకు వివరిస్తున్న ఏఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** నేటి ఆధునిక యుగంలో సాంకేతికత వ్యవసాయంలో కూడా వినియోగించడం జరుగుతుందని, డ్రోన్‌ల వాడకం ద్వారా ఖర్చు, సమయం వృదా కాకుండా ఉండేందుకు ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు గ్రామ పంట పొలాల్లో రైతులకు వ్యవసాయ సాంకేతిక యజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మినుముపంటపై డ్రోన్ వాడకంపై, వివిధ పంటలలో నానో యూరియా వాడకంపై ప్రదర్శన క్షేత్రాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ డ్రోన్‌ల వాడకం ద్వారా సమయం, పెట్టుబడి ఆదా అవుతుందని, మొక్కజొన్న, వరి, పత్తి, కంది, వివిధ పంటలలో పిచికారి చేసుకోవడానికి అనువుగా ఉంటుందని అన్నారు.అలాగే నానో యూరియా వాడకంపై ప్రదర్శన క్షేత్రాలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ బిటిఎం చక్రవర్తి నాయక్, ఆత్మకూరు అర్బన్ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బైరాపురం మహబూబ్ బాష, బహుళ ప్రయోజన విస్తరణ అధికారి ఎస్. రవిగౌడు, శంకర్‌నాయక్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



ట్యాబ్‌లు అందజేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** విద్యాభివృద్ధికి సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని 32వవార్డు కార్పొరేటర్ సాన శ్రీనివాసులు అన్నారు. డిజిటల్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కల్లూరు అర్బన్ పరిధిలోని ముజాఫర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వతరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం చంద్రశేఖర్ అధ్యక్షతన ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సాన శ్రీనివాసులు మాట్లాడుతూ సీఎం జగన్ మనబడి నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను అందిస్తున్నారన్నారు. మరోసారి సీఎంగా జగన్‌ను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ వైస్‌ప్రెసిడెంట్ శివసందెపోగు, వైసీపీ నాయకులు షేక్షావలి, ఇస్మాయిల్, ముళ్ళ హుసేన్,సాహెబ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బ్రిటీష్ వాళ్ల గుండెల్లో దడ పుట్టించిన ఘనత నేతాజీదే



నేతాజీకి నివాళులర్పిస్తున్న ప్రజా ఆత్మగౌరవ వేదిక నాయకులు

**ఆదోనిరూరల్, మేజర్‌న్యూస్ :** బ్రిటీష్ వాళ్ల గుండెల్లో దడ పుట్టించిన ఘనత నేతాజీదేనని ప్రజా ఆత్మగౌరవ వేదిక రాష్ట్ర అధ్యక్షులు భీమారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కృష్ణలు పేర్కొన్నారు. మంగళవారం నారాయణ జూనియర్ కాలేజీలో సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే ప్రాణత్యాగాల ఫలితమేనన్నారు. పౌరుషానికి మారు పేరని, భారత దేశ బానిస సంకెళ్ల నుండి విముక్తి పొందారన్నారు. విద్యార్థినీ విద్యార్థులు సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఆత్మగౌరవ వేదిక నాయకులు ఉదయ్, ప్రదీప్‌లు పాల్గొన్నారు.

## సెబ్ సిఐగా విశ్వనాథ్‌రెడ్డి



**నంద్యాలక్రైం, మేజర్‌న్యూస్ :** నంద్యాల సెబ్ సిఐగా విశ్వనాథ్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా కడప జిల్లాలో సెబ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తూ నంద్యాల సెబ్ స్టేషన్‌కు ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ అయ్యారు. బాధ్య తలు స్వీకరించిన అనంతరం జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకరా ముడును జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే: గౌరు దంపతులు

### - ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో టీడీపీ తప్పక అధికారంలోకి వస్తుందని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరువెంకటరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గౌరు వెంకటరెడ్డి అన్నారు. నగరంలోని గౌరు దంపతుల స్వగృహంలో మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. నారాలోకేష్ ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరుకుంటూ నారాలోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, కల్లూరు మాజీ ఎంపీపీ మాదేష్, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్.వి.రామక్రిష్ణ, టీడీపీ నాయకులు జవ్వాజి గంగాధర్ గౌడ్, కాసాని మహేష్‌గౌడ్, మాదన్న, శేఖర్‌చౌదరి, కురువ ధనుంజయ, శ్రీనివాసరావు, చంద్ర, వంగాల జనార్ధన్‌రెడ్డి, సంపతిలక్ష్మిరెడ్డి, అనిల్, రవి, సతీష్, విజయ్‌యాదవ్, రాజుయాదవ్, పుసులూరు దామోదర్‌రెడ్డి, దొడ్డిపాడు బాష, ఉలిందకొండ కరీం, బొల్లారం పివి.రమణరెడ్డి, లక్ష్మిపురం మారెన్న, నెరవాడ జాఫర్ పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ వారిచే దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**నంద్యాలఅర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం జగజ్జననీ నగర్‌లోని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు మస్తాన్‌వలి అధ్యక్షతన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురష్కరించుకొని రోటరీ క్లబ్ సహకారంతో 30మంది దివ్యాంగులకు దుప్పట్లు మరియుఏ పండ్లు పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు దండె దస్తగిరి, ప్రధాన కార్యదర్శి ప్రసాద రెడ్డిలు మాట్లాడుతూ నేతాజీ స్వతంత్ర్య పోరాటంలో ఆంగ్లేయుల పాలిట సింహ స్వప్నమై హింద్ ఫౌజ్ సంస్థను ఏర్పాటు చేసి కీర్తి గడించారన్నారు. ఇండియన్ నేషనల్ ఆర్మీ ఏర్పాటు చేసిన ఘనత నేతాజీకి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్‌కుమార్, నబీ రసూల్, మురళి, బాల తిమ్మయ్య, జగదీష్, చాంద్‌బాష, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేర్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

### - ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు వారి సొంతింటి కల నెరవేర్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాలకొల్లు గ్రామంలో ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ముందుగా పాలకొల్లు గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు గజమాలతో, బైక్ ర్యాలీలతో ఘనస్వాగతం పలికారు. అనంరతం గ్రామంలోని నాయకులు గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని నీటి కుంట ఆక్రమణకు గురైందని, వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం చేపట్టాలని, డీఆర్‌డీవో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారంలో న్యాయం జరగాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కుల, మత బేధాలకు అతీతంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటి పట్టాలను అందజేస్తుందన్నారు. అనంతరం ఇంటి పట్టాలను లబ్ధిదారులకు అందజేవారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ మద్దయ్య, జడ్పీటీసీ రంగనాథ్‌గౌడ్, ఎంపీపీ తిప్పన్న, తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, వైసీపీ నాయకులు వెంకటసుబ్బారెడ్డి, వెంకటరమణారెడ్డి, రమేష్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, వీఆర్వోలు, నాయకులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో

### ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి వేడుకలను శ్రీశైలం ప్రాజెక్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర సమరంలో తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పరుచుకున్నాడని, ఆంగ్లేయులను తనదైన రీతిలో ఎదుర్కొన్న ధీరశాలి అని వక్తలు పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు.

కార్యక్రమంలో అధ్యాపకులు విజయ ప్రసాద్, ప్రకాష్,బాల ఎల్లయ్య,ఇన్చార్జి ప్రిన్సిపల్ సూర్యనారాయణ, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శివశంకర్ తదితరులున్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ సేవలు చిరస్మరణీయం



సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అభిరుచి మధు

**నంద్యాల, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నంద్యాల భారతీయ జనతాపార్టీ కార్యాలయం నందు నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు ఆధ్వర్యంలో మనదేశ స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పపూలమాల వేసి పేదవారికి పండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. మన దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమర యోధులను, శాస్త్రవేత్తలను, మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరూ భారతమాత కన్న వీరులలో నేతాజి ఒకరు. ఈయన జన్మదినాన్ని దేశ్ ప్రేమ్ దివస్‌గా జరుపుకుంటాము. బ్రిటిష్ కబంధ హస్తాల నుంచి మాతృభూమిని విముక్తం చేసే దిశగా భారత స్వరాజ్య సంగ్రామంలో నేతాజీ పోషించిన పాత్రకు యావత్ భారత జాతి వారికి రుణపడి ఉందని అన్నారు. శివ శంకర్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1897జనవరి 23వ తేదీన జన్మించారు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు మన భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో సుభాష్ చంద్రబోష్ స్థానం మరువలేనిదన్నారు. ఒకవైపు అహింసా వాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తుంటే బోస్ మాత్రం ఆయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి అది ఆచరణలో పెట్టిన మహనీయుడన్నారు. బ్రిటిష్ వారిమీద పోరాడినందుకు చాలా సార్లు ఆంగ్లేయులచే కారాగారంలో నిర్బంధించ బడ్డారని ఆయన అన్నారు. బర్మాలో భారత జాతీయ సైన్యం పాల్గొన్న ర్యాలీలో ఆయన చేసిన వ్యాఖ్యలు చాలా ఉత్తేజ పూరితమైనవి అన్నారు. వీటిలో ప్రసిద్ధి గాంచింది మీ రక్తాన్ని ధారపోయండి, మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని చెప్పారన్నారు. ఈ ర్యాలీలో భారత ప్రజలను బ్రిటిష్ ప్రభుత్వం వ్యతిరేక పోరాటంలో తమతో పాటు చేరమని పిలుపునిచ్చాడు. హిందీలో సాగిన ఈ ప్రసంగం ఆద్యంతం ఉత్తేజ భరితంగా సాగిందని కొనియాడారు. మన భారత ప్రజల్లో ధైర్యాన్ని నింపిన స్వాతంత్ర్య పోరాట యోధులు మన చంద్ర బోస్ అన్నారు. అలాంటి ముద్దు బిడ్డ మన దేశంలో జన్మించడం మన భారతీయుల అదృష్టమన్నారు. ఆయన 1945 ఆగస్టు 18న తాను ప్రయాణిస్తున్న విమానంతో సహా అదృశ్యం అయ్యారని అన్నారు. మనదేశ స్వాతంత్ర్య సమర యోధులను, శాస్త్రవేత్తలను, మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరినీ స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బీజేపీ నాయకులు యం.గంగాధర్, పట్టణ అధ్యక్షులు కసెట్టి చంద్ర, శివ, సాయి, ఉపేంద్ర నాథ్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, గోస్పాడు మండల అధ్యక్షుడు మధు గోపాల్, నక్క నగేష్, ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రమల బాలామని, మహిళ నాయకురాలు స్వాతి, కిసాన్ మోర్చ మద్దిలేటి, మైనార్టీ నాయకులు ముక్తార్ బాష, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# కర్నూలు ముస్లింలందరూ టీడీపీకి మద్దతునిస్తున్నారు

– కర్నూలు టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్



టీడీపీలో చేరుతున్న దృశ్యం

కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి : కర్నూలులో ఉన్న ముస్లిం సోదర సోదరీమణులందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తున్నారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి టీజీ భరత్ అన్నారు. మంగళవారం నగరంలోని 6వవార్డు గరీబ్‌నగర్‌లో ఇంతియాజ్, ఖరీముల్లా, నూర్‌లు వారి అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ ఇప్పుడు నాయకులు ముస్లింలను ఓట్ల కోసం వాడుకున్నారే తప్ప ముస్లింకు మేలు చేయలేదన్నారు. ఈ ప్రభుత్వంలో రంజాన్ తోఫా ఇవ్వడం లేదన్నారు. దుల్హన్ పథకానికి కొత్త నిబంధనలు పెట్ట కోతలు పెట్టారన్నారు. కర్నూలులో మతం పేరు చెప్పి గెలిచిన నాయకులు ముస్లిం కోసం చేసిందేమీ లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ముస్లింల సంక్షేమం కోసం ఉన్న పథకాలన్నింటిని మళ్లీ అమలు చేస్తామని భరత్ హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రజలకు మంచి చేసేందుకు ఎన్నికల్లో పోటీల్లో చేస్తున్న టీజీ భరత్‌ను వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేను చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇబ్రహీం, షాకీర్, ఫయాజ్, జాకీర్ పాల్గొన్నారు.

# 25న అర్లబండ అంబాభవాని రథోత్సవం

– రథోత్సవంకు సిద్ధం చేస్తున్న భక్తులు

కోసిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని అర్లబండ గ్రామ కొండల్లో వెలసిన శ్రీఅంభా భవాని రథోత్సవం 25వ తేదీన నిర్వహించ డం జరుగుతుంది. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా అమ్మవారి రథోత్సవం నిర్వహించేందుకు పీఠాధిపతులు మఠ్రిస్వామి తాత ఆధ్వర్యంలో సర్వం సిద్ధంచేయడం జరిగింది. మూడురోజులపాటు ఈ జాతర మహోత్సవాలు నిర్వహిస్తారు.

అమ్మవారి చరిత్ర: వందగల్లు గ్రామంలో వెంకవదూత, కృష్ణవదూత అనే ఇద్దరు వందగల్లుకొండల్లో అమ్మవారి ప్రత్యక్షంకొరకు తపస్సు చేస్తుండగా గ్రామస్తులు గ్రామస్తులు గమనించి వారిపై దాడులుచేసి గ్రామం నుండి తరమివేయడం జరిగింది. అక్కడి నుండి కృష్ణవదూత పారిపోయి అర్లబండ గ్రామ



రథోత్సవానికి సిద్ధంగా ఉన్న రథం

కొండల్లో తపస్సుచేసి అమ్మవారి దర్శనం లభించడంతో అక్కడే కృష్ణవదూత ప్రత్యేక దేవాలయాన్ని ఏర్పాటుచేసి పూజ కార్యక్రమాలను చేపట్టినట్లు పెద్దలు చెప్పడం జరిగింది. ఆయన కాలక్రమేణ తరువాత మఠ్రిస్వామి



పూజలందుకుంటున్న మఠ్రిస్వామితాత

తాత దేవాలయానికి పీఠాధి పతిగా కొనసాగుతూ దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తూ అమ్మవారి భక్తులుగా, పీఠాధిపతిగా కొనసాగుతున్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు స్వామివారి ఆధ్వర్యంలో అమ్మవారి రథోత్సవం కన్నుల పండుగగా జరుగుతుంది.

# అభివృద్ధి ఎక్కడో చూపెట్టు..చర్చకు నేను రెడీ..

- ఎమ్మెల్యే శిల్పాకు భూమా సవాల్
- నంద్యాలలో నేరాలు పెరిగాయి..
- పోలీసులు, ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి
- టీడీపీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్: నంద్యాల పట్టణంలో అభివృద్ధిని ఇంత చేశాం... అంత చేశామంటూ వైసీపీ నేతలు ఊకదంపుడు ఉపన్యాసాలు చెబుతున్నారని...అభివృద్ధి ఎక్కడో చూపెట్టాలని తాను చర్చకు నేను రెడీ అంటూ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నంద్యాల పట్టణంలో హత్యలు, అత్యాచారాలు, అనుమానాస్పద స్థితిలో నేరాలు పెరిగిపోయాయన్నారు.ఇటీవల శిల్పా వెంచర్‌లో బాలిక మృతి కేసులో ఆయన తీవ్రంగా స్పందించారు. బాలిక అనుమానాస్పదంగా మృతి చెందినా స్పందించకపోవడం దారుణం అన్నారు. ఆ వెంచర్‌లో బాలికను అత్యాచారం చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ప్రచార మాధ్యమాల్లో వచ్చినా పోలీసులు సరైన సమాధానం చెప్పడం లేదన్నారు. బాలిక మృతిపై ఎమ్మెల్యే, పోలీసులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ సురేంద్ర హత్య కేసులో కొందరిని అరెస్టు చేసినా విడుదలై దర్జాగా తిరుగుతున్నారని అన్నారు. కానిస్టేబుల్ హత్యలో అసలు సూత్రధారిని పోలీసులు పట్టుకోవాలని వెనక ఉండి నడిపించిన వారి వివరాలు బయటపెట్టాలన్నారు. మున్సిపల్ ఉద్యోగి ఒకరు సెల్ఫీ తీసుకుని నా చావుకు కారణంగా మాజీ కౌన్సిలర్ కన్నమ్మ అంటూ సెల్ఫీ తీసుకుని మృతి చెందినా అసలైన నిందితులను ఏమీ చేయలేదన్నారు. అభివృద్ధి విషయానికి వస్తే నంద్యాల పట్టణం తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. అమృత్ స్కీం పథకం తమ హయాంలోనే మంజూరైందని దానిని ఇంతవరకు పూర్తి చేయలేదన్నారు. అమృత్ స్కీం పథకంకు మున్సిపాలిటీ ఈఎంఐలు కడుతూనే ఉన్నారని, అది ప్రజల సొమ్ము వృధాకాదా అని ప్రశ్నించారు. నందమూరినగర్‌కు వెళ్లేదారిలో కుందూబ్రిడ్జి ఇంకా కొనసాగుతూనే ఉందని, అలాగే పట్టణంలో కొన్ని వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం పూర్తి కాలేదన్నారు. టి డ్కో గృహాలను ఇంతవరకూ ప్రారంభించలేదన్నారు. నాలుగేళ్లుగా నంద్యాల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఎన్నోసార్లు చెప్పినా స్పందించని శిల్పా ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని అభివృద్ధికి ఛాలెంజ్ అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే అనుచరుడు మద్యం విక్రయిస్తూ అధికారులకు దొరికితే కేవలం కొన్ని బాటిళ్లను మాత్రమే చూపెట్టడానికి నిజం ఏమిటో అందరికీ తెలుసన్నారు. ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో వైసీపీ పతనం కాకతప్పదన్నారు. ఈసమావేశంలో కౌన్సిలర్ మాబువలి, కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, నంద్యాల మైనారిటీ ప్రధాన కార్యదర్శి మస్తాన్, కౌన్సిలర్ నాగార్జున, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మద్దికెర కైలాస్, న్యాయవాది నరేంద్రకుమార్‌రెడ్డి, టీడీపీ యువ నాయకులు మధు, లక్ష్మి, దస్తగిరి, హుశేన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ.50వేల విరాళం

బనగానపల్లెరూరల్,న్యూస్: నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధి కొరకు 50వేల రూపాయల విరాళాన్ని నంద్యాల జిల్లా నంద్యాల పట్టణం మూలసాగరం వాస్తవ్యులు మేడం పెద్ద వెంగళ్ రెడ్డి ఆలయ కార్యనిర్వాహణ అధికారి రామానుజన్‌కు విరాళాన్ని అందజేశారు. ఆలయ అధికారులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఆలయ అర్చకులు వారికి అమ్మవారి దర్శన అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. దాతల సహకారంతో ఆలయాన్ని అన్ని మౌళిక వసతులతో తీర్చిదిద్దుతున్నట్లు ఆలయ అధికారి రామానుజన్ తెలిపారు.



## సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడిన పెట్రోల్ బంక్ ఓనర్లు

– మండలంలోని రెండు పెట్రోల్ బంకుల్లో రూ.లక్ష మోసం చేసిన మోసగాళ్లు

– ఓ ఎస్సై బంధువుకు ప్రమాదమంటూ ఏఎస్సై అంటూ మోసం

గడివేముల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన గడివేములలోని ఓ పెట్రోల్ బంకులో, బిలకలగూడూరు బాట వద్ద ఉన్న మరో పెట్రోల్ బంకులో సైబర్ నేరగాళ్లు రూ. 1.05 లక్షలు మోసం చేసినట్లు బాధితులు తెలిపారు. సైబర్ నేరగాళ్లు పెట్రోల్ బంకుల ఓనర్లకు ఫోన్ చేసి తాను ఏఎస్సై అంటూ ఎస్సై బంధువులకు ప్రమాదం జరిగిందని త్వరగా డబ్బులు కావాలని అడిగారు. మీ వద్దకు మా వాళ్లు వచ్చి డబ్బులు ఇస్తారని తనకు ఫోన్ పే చేయాలని నమ్మించారు. ఓనర్లను నమ్మించి డబ్బులు ఫోన్ పే చేయించుకున్నారు. తరువాత డబ్బుల కోసం ఓనర్లు ఫోన్ చేసినా సమాధానం ఇవ్వకపోవడంతో తాము మోసపోయామని గ్రహించిన ఓనర్లు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది ప్రజలకు, వ్యాపారస్తులకు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పిస్తున్నా మారడం లేదు. ఇప్పటికైనా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## ఆలూరు ఎమ్మెల్యేగా బరిలో ఉంటా : మంత్రి జయరాం



గుమ్మనూరు జయరాం

దేవనకొండ, మేజర్ న్యూస్ : రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో తప్పకుండా ఉంటానని మంత్రి గుమ్మనూరు జయరాం తన అనుచరులకు చెప్పినట్లు సమాచారం.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జయరాంను కర్నూలు ఎంపిగా పోటీ చేయాలని ఆదేశిస్తూ నియోజకవర్గ సమన్వయకర్తగా విరుపాక్షిని నియమించిన విషయం తెలిసిందే.దీంతో మింగుడు పడని జయరాం రానున్న ఎన్నికల్లో తన గెలుపును ప్రక్కన పెట్టి విరుపాక్షి ఓటమే ధ్యేయంగా పావులు కదుపుతున్నాడు.ఇందులో భాగంగానే ఇప్పటికే తాను ఎంపిగా పోటీ చేసేది లేదని టిడిపి లేదా కాంగ్రెస్ పార్టీ నుండి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తానని కాబట్టి మన వర్గం ఏ నిర్ణయం తీసుకోకూడదని సంకేతాలు పంపుతున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే ఆయా మండలాలలోని పలువురు నాయకులకు చరవాణి ద్వారా వివరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటికే విరుపాక్షి దేవనకొండ మండలంలోని పలు గ్రామాలలో ఆయా నాయకులను, సర్పంచులను,యంపిటిసిలను కలుస్తూ ముందుకెళ్తున్నారు.కొందరు జయరాంను కాదని బహిరంగంగా విరుపాక్షితో కలవకపోయినా చరవాణి ద్వారా వైకాపా అధిష్ఠానం ఆదేశాల మేరకు మీ వెంటే నడుస్తామని హామీ ఇస్తున్నట్లు తెలుస్తోంది.ఏది ఏమైనా రానున్న ఎన్నికల్లో జయరాం ఏ పార్టీ నుండి పోటీ చేసినా వైకాపా అభ్యర్థి గెలుపు సాధ్యం కాదని కాబట్టి ఆలూరులో మరోసారి వైకాపా జెండా ఎగరాలంటే మంత్రి జయరాం సహకారం తప్పకుండా ఉండాలని లేదంటే పార్టీ నష్టపోవడం ఖాయమని చర్చించుకుంటున్నారు.

## దళితవాడలను ప్రత్యేక పంచాయతీలుగా గుర్తించాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ ఏపీలో అధికారంలోకి వస్తే దళితవాడలను ప్రత్యేక పంచాయతీలను చేస్తామని ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల అన్నారు. పార్టీ మేనిఫెస్టోలో దళితవాడలను ప్రత్యేక పంచాయతీలు చేయాలన్న అంశాన్ని అజెండాగా పెడతామన్నారు. శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చిన ఆమెను అంబేద్కర్స్ ఇండియా రాష్ట్ర సైనిక్ కన్వీనర్ తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో ఏఐఎం నాయకులు, సైనికులు, మహిళలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఆమెకు వినతి పత్రం అందజేశారు. పురుషోత్తం, రాంబాబు, పెయ్యల చంటి, సుంకిరమణ, రాజు, మల్లమ్మ, రాజేశ్వరి వినతిపత్రం అందించిన వారిలో ఉన్నారు.

## గ్రామాభివృద్ధిని మరచిన యర్రగుంట్ల గ్రామ సర్పంచు

– పలు వీధుల్లో రోడ్ల పైనే రోడ్లు..పలు వీధుల్లో రోడ్ల పై మురుగు నీరు

శిరివెళ్ల, మేజర్‌న్యూస్ : ఆనాడు జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గ్రామాభివృద్ధే ధ్యేయమని, మాయమాటలు చెప్పి వాగ్దానాలు చేసి గెలిచిన యర్రగుంట్ల గ్రామ సర్పంచు అభివృద్ధిని మరిచారు. తనకి నచ్చిన చోట రోడ్ల పైనే మళ్లీ రోడ్లు వేస్తున్నారు. మరికొన్ని వీధుల్లో రోడ్ల పై మురుగు నీరు ప్రవహిస్తున్నా పట్టించుకోని గ్రామ సర్పంచు విధి విధానాలతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పార్టీలకుఅతీతంగా, కులమతాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి చేస్తానని మాయ మాటలు చెప్పి ఎన్నికల్లో గెలిచారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు మొండిచేయి చూపిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇంక రెండు మూడు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయని ఆ ఎన్నికల్లో ఓట్లతో సమాధానం చెప్తామని మురుగు నీరు ప్రవహించే కాలనీ ప్రజలు పేర్కొన్నారు. సర్పంచు తనకు నచ్చిన చోట, తన ఇంటికి వెళ్లడానికి రోడ్ల పై మళ్లీ రోడ్లు వేయడం చేస్తున్నారని అన్నారు. అదే కాకుండా సర్పంచు సొంతంగా కాంట్రాక్ట్‌కు తీసుకుని వేసిన రోడ్లకు నీరు కొట్టేందుకు, తదితర పనులకు పంచాయతీ కార్మికులను ఉపయోగించుకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ సర్పంచు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పరిశీలన

మైదానం పరిశీలించిన అధికారులు

కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:

నగరంలోని కర్నూలు పోలీసు పరేడ్ మైదానం మంగళవారం అధికారులు పరిశీలించారు. శుక్రవారం జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపించడానికి తీసుకోవాల్సిన చర్యలు, చేయాల్సిన ఏర్పాట్ల గురించి సంబంధితాధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ నాగరాజు, డిప్యూటీ ఇంజనీర్ రవిచంద్ర, డీఆర్‌డీఏ పీడీ సలీంబాష, సమాచార శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దివాకర్‌రావు పాల్గొన్నారు.